


# దేవుడు మనిషిని గూర్చి సాక్ష్యమిచ్చుట

*యేసయ్య ఉన్నతమైన నామమునకు మహిమ కలుగును గాక!*

*స అనగా స్వంత. అక్షి అనగా కన్ను లు. స్వంత కన్ను లతో చూచి చెవులతో విని, నోటితో చెప్పేదే సాక్ష్యం. మామూలుగా మనకు తెలిసిన సాక్ష్యం మనుష్యుల గూర్చి మనుష్యులు చెప్పేవి. కాని దేవుడే మనుష్యుల గూర్చి సాక్ష్యం చెబితే !*

*రండి. వాక్యంలో పరిశీలిద్దాం.*

1. *నోవహు: ఆది 6:9* నోవహు వంశావళి యిదే. నోవహు నీతిపరుడును తన తరములో నిందారహితుడునై యుండెను. నోవహు **దేవునితో కూడ నడచినవాడు.**
2. *మోషే: సంఖ్యా 12:7* అతడు **నా యిల్లంతటిలో నమ్మకమైనవాడు.**
3. *యోబు: యోబు 1: 1, 8* ఊజు దేశమునందు యోబు అను ఒక మనుష్యు డుండెను అతడు . **యథార్థవర్తనుడును, న్యాయవంతుడునై దేవునియందు భయభక్తులు కలిగి చెడుతనము విసర్జించిన వాడు.** *యోబు 2:3* అందుకు **యెహోవా నీవు నా సేవకుడైన యోబు సంగతి ఆలోచించితివా? అతడు యథార్థవర్తనుడును న్యాయవంతుడునై దేవునియందు భయభక్తులు కలిగి చెడుతనము విసర్జించిన వాడు, భూమిమీద అతనివంటి వాడెవడును లేడు.** నిష్కారణముగా అతనిని పాడుచేయుటకు నీవు నన్ను ప్రేరేపించినను అతడు ఇంకను తన యథార్థతను వదలక నిలకడగా నున్నాడనగా
4. *దావీదు: అ. కా. 13:22* తరువాత అతనిని తొలగించి దావీదును వారికి రాజుగా ఏర్పరచెను. మరియు ఆయన నేను యెష్షయి కుమారుడైన దావీదును కనుగొంటిని అతడు **నా యిష్టానుసారుడైన మనుష్యుడు, అతడు నా ఉద్దేశములన్నియు నెరవేర్చునని** చెప్పి అతనినిగూర్చి సాక్ష్యమిచ్చెను.
5. *హిజ్కియా : 2 రాజులు 18:6 అతడు యెహోవాతో హత్తుకొని,* **ఆయనను వెంబడించుటలో వెనుక తీయక** ఆయన మోషేకు ఆజ్ఞాపించిన **ఆజ్ఞలన్నిటిని గైకొనుచుండెను.**
6. *యోషీయా: 2 రాజులు 18:6* అతడు ***యెహోవా దృష్టికి యథార్థముగా నడుచుచు,*** కుడి యెడమలకు తిరుగక తన పితరుడగు దావీదు చూపిన ప్రవర్తనకు సరిగా ప్రవర్తించెను
7. *యోవాషు: 2 దిన 24:2* యాజకుడైన యెహోయాదా బ్రదికిన దినములన్నియు **యోవాషు యెహోవా దృష్టికి యథార్థముగా ప్రవర్తించెను.**
8. *హనన్యా: నెహెమ్యా 7:2* నా సహోదరుడైన హనానీకిని, కోటకు అధిపతియైన హనన్యాకును యెరూషలేముపైన అధి కారము ఇచ్చితిని. **హనన్యా నమ్మకమైన మనుష్యుడు, అందరికంటె ఎక్కువగా దేవునియెదుట భయభక్తులు గలవాడు.**
9. *జెకర్యా – ఎలీసబెతు: లూకా 1:36* వీరిద్దరు ప్రభువు యొక్క **సకలమైన ఆజ్ఞల చొప్పునను** న్యాయవిధుల చొప్పునను *నిరపరాధులుగా* నడుచుకొనుచు **దేవుని దృష్టికి *నీతిమంతులై*** యుండిరి.




*10. యోసేపు: మత్తయి 1:19* ఆమె భర్తయైన ***యోసేపు నీతిమంతుడైయుండి*** ఆమెను అవమానపరచనొల్లక రహస్యముగా ఆమెను విడనాడ ఉద్దేశించెను

*11. సుమెయోను: లూకా 2:25* యెరూషలేము నందు సుమెయోనను ఒక మనుష్యుడుండెను. **అతడు నీతి మంతుడును భక్తిపరుడునైయుండి, ఇశ్రాయేలుయొక్క ఆదరణకొరకు కనిపెట్టువాడు; పరిశుద్ధాత్మ అతనిమీద ఉండెను.**

*12. నతనయేలు: యోహాను 1:47* యేసు నతనయేలు తన యొద్దకు వచ్చుట చూచి ***ఇదిగో యితడు నిజముగా ఇశ్రాయేలీయుడు, ఇతనియందు ఏ కపటమును లేదని అతనిగూర్చి చెప్పెను.***

*13. జక్కయ్య: లూకా 19:9* అందుకు యేసు - **ఇతడును *అబ్రాహాము కుమారుడే*,** ఎందుకనగా నేడు ఈ యింటికి రక్షణ వచ్చియున్నది.

*14. కొర్నెలీ అ. కా. 10:1* ఇటలీ పటాలమనబడిన పటాలములో శతాధిపతియైన **కొర్నేలీ అను *భక్తిపరుడొకడు*** కైసరయలో ఉండెను.

*ముగింపు :*

**మనుష్యుల గురించి మనుష్యులు చెప్పే సాక్ష్యం ప్రతిసారి నిజం కానక్కరలేదు. కాని దేవుడు మనుష్యుల గూర్చి చెప్పే సాక్ష్యం యుగయుగములకు నిజం, శాశ్వతం. దేవుడు మన గురించి తండ్రి ఎదుట, దేవదూతల ఎదుట ఒప్పుకొంటేనే గాని మనకు పరలోకరాజ్యంలో ప్రవేశము లేదు. లూకా 12:8 మరియు నేను మీతో చెప్పునదేమనగా, నన్ను మనుష్యుల యెదుట ఒప్పుకొనువాడెవడో, మనుష్యకుమారుడు దేవుని దూతల యెదుట వానిని ఒప్పుకొనును.** ప్రకటన 3:5 జయించువాడు ఆలాగున తెల్లని వస్త్రములు ధరించుకొనును; జీవ గ్రంథములో నుండి అతని పేరెంత మాత్రమును తుడుపు పెట్టక, నా తండ్రి యెదుటను ఆయన దూతల యెదుటను అతని పేరు ఒప్పుకొందును.

**మరి మన సాక్ష్యమేమిటి? సాక్ష్యం కాపాడుకున్నామా? పోగొట్టుకున్నామా? మనము సాక్ష్యాన్ని మనుష్యుల దగ్గర మాత్రమే కాక, దేవుని దగ్గర కూడా సంపాదించుకుందాం. మన సాక్ష్యం మనకు పరలోకంలో ఘనతను, స్వాస్థ్యాన్ని కలుగజేస్తుంది. అందుకై ప్రయాసపడుదాం. మన సాక్ష్యాలను పరీక్షించుకొనే ఒక మంచి ప్రయోగశాల దేవుని మందిరం. లోపాలుంటే సరిచేసుకుందాం. ఆలాగున పరిశుద్ధాత్మ దేవుడు మనకు సహాయము దయచేయును గాక. ఆమేన్...!ఆమేన్...!ఆమేన్...!**